
# నాకే ఎందుకు?

## నిరీక్షణ లేనివారికి నిరీక్షణ



అమేజింగ్ ఫ్యాక్ట్స్

కరపత్రములు

మిమ్మల్ని ప్రభావితము చేయు వాస్తవ సత్యములు

ఒక అద్భుతమైన వాస్తవ సత్యము : తన కొడుకును కోల్పోయి ఆర్థిక ఇబ్బందులకు గురైన రెండు సంవత్సరాల తరువాత, చికాగో వ్యాపారవేత్త అయిన హొరాషియో స్పాఫోర్డ్ గారికి తన భార్య మరియు నలుగురు కుమార్తెలు ప్రయాణికులుగా ఉన్న ఓడ మునిగిపోయిందని సమాచారం అందింది. అతని భార్య బతికి ఉండగా, అతని కుమార్తెలు అందరూ చనిపోయారు. తన భార్యను చేరడానికి వెళ్ళేటప్పుడు, హొరాషియో ఓడ తన పిల్లలు మునిగిపోయిన ప్రదేశానికి సమీపంలో ప్రయాణించింది. అతడు వారి నీటి సమాధిపై హృదయవేదనతో చూస్తున్నప్పుడు, ప్రపంచంలోని అత్యంత ప్రియమైన మరియు ఉత్సాహభరితమైన క్రైస్తవ ఆంగ్ల గీతాలలో ఒకదాన్ని కలం చేయడానికి (వ్రాయడానికి) అతడు ప్రేరణ పొందాడు : "ఇట్ ఈజ్ వెల్ విత్ మై సోల్ (ఇది నా ఆత్మకు మేలుకరముగా ఉన్నది)."

హొరాషియో యొక్క విశ్వాసం అటువంటి విచారణ మరియు గందరగోళాల ద్వారా అతనిని నిలబెట్టింది, చరిత్ర అంతటా, ప్రేమగల దేవుడు ఉంటే, చెడు పనులు ఎందుకు జరుగుతున్నాయో అని దాదాపు ప్రతి వ్యక్తి ఆలోచిస్తున్నారు. ప్రపంచంలో చెడు ఎందుకు ఉంది? నిస్సందేహంగా, మీరు మీ జీవితంలో విషాదం మరియు బాధలను కూడా అనుభవించారు – మరియు "నాకే ఎందుకిలా జరుగుతుంది?" అని అడగడం చాలా సరళమైన మరియు సహజమైన ప్రశ్న.

శుభవార్త ఏమిటంటే, బైబిలులో నిజమైన సమాధానాలు ఉన్నాయి – అవి మిమ్మల్ని నిలకడగా ఉంచుతాయి మరియు మీకు నిరీక్షణను కలిగిస్తాయి.

## చెడు మరియు బాధల గురించి ఆరు బైబిల్-ఆధారిత వాస్తవ సత్యాలు ఇక్కడ ఉన్నాయి.

### 1 చెడు ఉనికిని దేవుడు ఎందుకు అనుమతిస్తున్నాడు?

“దేవుడు ప్రేమాస్వరూపి” అని బైబిలు స్పష్టముగా పేర్కొనుచున్నది (1 యోహాను 4:8) మరియు మీరు అభివృద్ధి చెందాలని మరియు ఆనందంతో నిండిన భవిష్యత్తును కలిగి ఉండాలని ఆయన కోరుకుంటాడు (యిర్మీయా 29:11). మరి అలాంటప్పుడు మనం చెడు మరియు బాధలను ఎందుకు అనుభవిస్తున్నాము?

దేవుడు మీతో నిజమైన, ప్రేమగల సంబంధాన్ని కోరుకుంటాడు, కానీ నిజమైన ప్రేమ ఉనికిలో ఉండాలంటే నిజమైన స్వేచ్ఛ (స్వతంత్రము) ఉండాలి. ఆయన ఈ స్వతంత్రమును అందరికీ ఇచ్చును, అబద్ధమునకు జనకుడైన లూసిఫరు వంటి దేవదూతలు (యోహాను 8:44), పరలోకములో తిరుగుబాటును ప్రేరేపించి, పాపాన్ని భూమికి తీసుకువచ్చినప్పుడు అతడు సాతానుడుగా మారాడు.

దేవుడు వెంటనే సాతానుడిని ఎందుకు చంపలేదు? తన తిరుగుబాటు యొక్క మొదటి క్షణాలలో అపవాది నాశనమైతే, దేవుని దేవదూతలు మరియు మీతో సహా ఇతర తెలివైన జీవులు ప్రేమకు బదులుగా భయంతో దేవునిని సేవించడం ప్రారంభించేవారు.

అందువల్ల, అతని మార్గాన్ని అనుసరించడం ద్వారా విశ్వానికి ఎంత హాని కలుగుతుందో చూపించటానికి దేవుడు సాతానుడిని

అనుమతించాడు. దేవుడు దీర్ఘశాంతముగలవాడై కూడా ఉండి, "యెవడును నశింపవలెనని యిచ్ఛయింపక, అందరు మారుమనస్సు పొందవలెనని" కోరుచున్నాడు (2 పేతురు 3:9), అందువల్ల ఆయన మీలాంటి ప్రతి మానవుడికి ఆయన వైపు తిరిగి రావడానికి వీలైనంత ఎక్కువ సమయం ఇస్తున్నాడు!

## 2 మంచి వ్యక్తులకు చెడు విషయాలు ఎందుకు జరుగుతాయి?

బైబిల్లోని అత్యంత నీతిమంతులలో ఒకరైన యోబు నేరుగా సాతానుడు చేత దాడి చేయబడ్డాడు, అతన్ని వేధించడానికి సాతానుడు దేవుని అనుమతి అడగవలసి వచ్చింది (యోబు 1:8–12). "యథార్థవర్తనుడును, న్యాయవంతుడునై" ఉన్న వ్యక్తి (1వ వచనము) కూడా అకస్మాత్తుగా గొప్ప విషాదాన్ని అనుభవించవచ్చు. ప్రతి ఒక్కరికీ వివిధ స్థాయిల్లో బాధలు సంభవిస్తాయి.

దేవుడు ప్రపంచాన్ని సుందరమైన పరలోకముగా సృష్టించినప్పటికీ, పాపం ద్వారా దానిని నాశనం చేయడానికి సాతానుడు ఎలా పూనుకున్నాడో యోబు జీవిత కథనం వివరిస్తుంది. మన సొంత ఎంపికల ద్వారా, ఇతరుల ద్వారా లేదా అపవాది చేతిగుండా కూడా బాధలు వాటిల్లుతాయని మనము ఊహించవచ్చు. జరిగే చెడు పనులకు చాలా మంది దేవుణ్ణి నిందించారు, కాని యేసు తన అనేక ఉపమానాలలో, "ఇది శత్రువు (సాతానుడు) చేసిన పని అని" చెప్పెను (మత్తయి 13:28). దేవుడు మంచివాడని ఎల్లప్పుడూ గుర్తుంచుకోండి.

## 3 ధనవంతుడు లేదా పేదవాడు, ఎవరూ నిరోధించలేరు.

దేవుడు "చెడ్డవారిమీదను మంచివారిమీదను తన సూర్యుని ఉదయింపజేసి, నీతిమంతులమీదను, అనీతిమంతులమీదను వర్షము కురిపించుచున్నాడు" అని మీకు తెలుసా? (మత్తయి 5:45). దేవుడు మీ మంచిని కోరుకుంటాడు, సాతానుడు అందరికీ హాని కలిగించడానికి ప్రయత్నిస్తాడు. బాధలు మన జీవితాల్లోకి ప్రవేశించకుండా విద్య, సంపద, మరియు హోదా కూడా నిరోధించలేవు.

దావీదు ఇశ్రాయేలును పరిపాలించడానికి దేవుడు ఎన్నుకున్న వ్యక్తి. అతడు గొప్ప సంపదను మరియు అతని సంస్కృతి అందించిన సకల ఉత్తమమైన వాటిని అనుభవించి వాటిని ఆస్వాదించాడు, అయినప్పటికీ శత్రువులు వెంబడించినప్పుడు మరియు అతని వ్యక్తిగత పాపం అతని పిల్లల మరణాలకు దారితీసినప్పుడు అతడు చాలా బాధపడ్డాడు. బాధలు ప్రతి ఒక్కరికీ సంభవిస్తాయి. వాటికి మనము ఎలా స్పందిస్తాము అనేది ముఖ్యం. విషాదాన్ని ఎదుర్కొంటూ కూడా, యోబు నమ్మకంగా స్పందిస్తూ, "యెహోవా నామమునకు స్తుతి కలుగునుగాక" అని అన్నాడు (యోబు 1:21).

## 4 బాధలు మనలను దేవునికి దగ్గరగా చేరుస్తాయి.

బైబిలు, "శ్రమకలుగక మునుపు నేను త్రోవ విడిచితిని ఇప్పుడు నీ వాక్యము ననుసరించి నడుచుకొనుచున్నాను. ... నేను నీ కట్టడలను నేర్చుకొనునట్లు శ్రమనొంది యుండుట నాకు మేలాయెను" అని

చెప్పుచున్నది (కీర్తన 119:67, 71). మన చుట్టూ ఉన్న ప్రపంచం క్షీణించినప్పుడు కూడా దేవుడు మనకు శాంతిని సమాధానాన్ని ఇవ్వగలడు. ఆయన మన దుఃఖాన్ని తొలగించి దాని స్థానంలో శాశ్వత ఆనందాన్ని దయచేయగలడు (యెషయా 61:1-3).

క్రైస్తవ స్వభావాన్ని పెంపొందించడంలో అనేక సవాళ్ల సమయాల్లో కూడా దేవుణ్ణి విశ్వసించడం నేర్చుకోవడం ఒక ముఖ్యమైన అంశం. బైబిల్ చెప్పినట్లుగా, "దేవుని ప్రేమించువారికి, ... మేలుకలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవి" (రోమీయులకు 8:28), అప్పుడు దేవుడు మనలను మరియు ఇతరులను రక్షించడానికి మన బాధలను ఉపయోగించవచ్చు. మీ బాధలలో కూడా ఆయనతో కలిసి పనిచేయడానికి కట్టుబడి ఉండండి.

## 5 దేవుడు తన పిల్లలతో ఎల్లప్పుడూ ఉంటాడు.

దేవుడు నిన్ను సృష్టించి నీ తల వెంట్రుకలను కూడా లెక్కించాడు (లూకా 12:7), ఆయన మీ క్షేమానికి సన్నిహితంగా ఉన్నాడు. ఆయన మీ విజయాలలో ఆనందిస్తాడు, మీరు బాధపెట్టినప్పుడు ఆయన దుఃఖిస్తాడు.

అంతేకాక, దేవుడు నష్టానికి కొత్తేమీ కాదు. ఈ పాప లోకం నుండి నిన్ను రక్షించడానికి మరణించిన తన సొంత కుమారుడైన యేసు యొక్క బాధలను మరియు త్యాగ బలియాగాన్ని ఆయన భరించాడు. అందుకే దు దుఃఖ సమయాల్లో దేవుని సాన్నిహిత్యాన్ని బైబిల్ ధృవీకరిస్తుంది : "విరిగిన హృదయముగలవారికి యెహోవా

ఆసన్నుడు నలిగిన మనస్సుగలవారిని ఆయన రక్షించును (కీర్తన 34:18). మీరు బాధలో ఉంటే, దేవుడు మీకు దగ్గరగా ఉన్నాడని మరియు ఆయన మీ కొరకు శ్రద్ధ వహిస్తున్నాడని తెలుసుకోండి.

## 6 పాపము మరియు బాధలు అంతం అవుతాయా?

మీరు బాధపడుతున్నప్పుడు మీరు నిరీక్షణ లేనట్టుగా భావించడం సాతానుడి లక్ష్యం. మీ పరిస్థితులు కఠినంగా ఉన్నప్పటికీ, విశ్వాసము, నిరీక్షణ మరియు ప్రేమ మీ వెన్నంటే ఉంటాయి (1 కొరింథీయులకు 13:13). పాపం, చెడు మరియు బాధలు అంతమవుతాయని దేవుడు వాగ్దానం చేశాడు : "సాయంకాలమున ఏడ్పు వచ్చి, రాత్రి యుండినను ఉదయమున సంతోషము కలుగును" (కీర్తన 30:5).

ప్రకటన 21:4లో, మనము ఒక విలువైన వాగ్దానం కనుగొంటాము. ఏదో ఒక రోజు, "ఆయన వారి కన్నుల ప్రతి బాష్పబిందువును తుడిచివేయును, మరణము ఇక ఉండదు, దుఃఖమైనను ఏడ్పైనను వేదనయైనను ఇక ఉండదు, మొదటి సంగతులు గతించి పోయెను." మనం యేసును విశ్వసించినప్పుడు, ఆయన మన ప్రస్తుత శోధనల ద్వారా మనకు సహాయం చేయడమే కాక, బాధలు లేని నిత్యజీవాన్ని వాగ్దానం చేస్తాడు. యేసు ప్రభువు ద్వారా ఇది ఎంతటి మనోహరమైన విమోచన ప్రణాళిక!

హొరాషియో తన బాధల చీకటిలో వ్రాసినట్లే, "వెన్ సారోస్ లైక్ సీ బిలోస్ రోల్ … ఇట్ ఈజ్ వెల్ విత్ మై సోల్ (సముద్రపు అలలు వంటి శ్రమలు నన్ను చుట్టుముట్టినను … అది నా ఆత్మకు మేలుకరముగా ఉన్నది)" అని మీరు కూడా చెప్పవచ్చు.




## ఇంకా మరింత తెలుసుకోవాలనుకుంటున్నారా?

“నిశ్చయ మరణము నుండి విమోచన” అనే మీ ఉచిత కాపీని డౌన్‌లోడ్ చేసుకోవడానికి **Certain03.AFTV.in** అనే వెబ్‌సైట్‌ను దర్శించండి. మీ కొరకు దేవుని రక్షణ ప్రణాళికను బాగా అర్థం చేసుకోవడానికి ఇది మీకు సహాయపడుతుంది.

---

AMAZING FACTS
India
www.AFTV.in
Post Box No 51
Banjara Hills, Hyderabad 500034
+91 916 916 4480 | Bookstore.AFTV.in